# పేరుకే పెద్ద ఆసుపత్రి !

(మొదటిపేజీ తరువాయి..)

అవుట్ పేషెంట్లు రాగా, మధ్నా భోజన అనంతరం,కేవలంఒకే ఒక వైద్యుడు, అందుబాటులో ఉన్నాడు. ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగులకు ఉపహారం మధ్యాహ్న భోజనం,రాత్రి భోజనం ఇవ్వడం లేదని పేషెంట్లు తెలిపారు. కేవలం రోజులో ఒకసారి మాత్రమే అది కూడా కేవలం పప్పు అన్నం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. లక్షలాది రూపాయల జీతభత్యాలు పొందుతున్న వైద్యాధికారులు, వారంలో ఒకటి రెండు రోజులు మాత్రమే విధులకు హాజరవుతూ, విధులు నిర్వహిస్తున్నారు. వంతుల వారీగా సెలవులు తీసుకుంటూ, అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండడం లేదు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ గా అనుబంధంగా మారడంతో, డిఎంఈ పరిధిలోకి వెళ్ళింది. మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ, ఒక్కడు మాత్రమే విధులలో ఉన్నారు. విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిని ప్రతిరోజు ఎంతమంది ఇన్ పేషెంట్లుగా ఉంటున్నారని, ఎంతమంది రోగులకు భోజన సౌకర్యాలు కల్పిస్తున్నారని ప్రశ్నించగా, తనకు తెలియదని అన్నారు. ఎంతమంది వైద్యులు విధులు నిర్వహించాల్సి ఉన్నారని ప్రశ్నించగా తనకు తెలియదంటూ సమాధానం ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ విధంగా ఉంటే, రోగులకు ఏ విధంగా వైద్య సేవలు అందుతాయని ప్రశ్నించగా, తనకు సంబంధం లేదని పైఅధికారులు అని అడగాలని సూచించారు. స్థానికంగా డిసిహెచ్ఎస్, డిఎంఇ అందుబాటులో లేకపోవడంతో, విధులు నిర్వహిస్తున్న వైద్యున్ని ఆసుపత్రికి సంబంధించిన వివరాలు అడగగా, తనకు తెలియదు అంటూ సమాధానం దాటవేశారు. వందలాదిమంది రోగులు ప్రతినిత్యం వైద్య సేవల కోసం ఈ ఆస్పత్రికి వస్తుండగా, వైద్యులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విధులు నిర్వహించాల్సిన వైద్యులు , విధులకు హాజరైన కేవలం రెండు మూడు గంటలు మాత్రమే ఆసుపత్రిలో ఉంటూ, ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధులకు ఎగనామం పెడుతున్నారు. వైద్యులు విధులకు రాకున్న, అధికారులు గానీ ప్రజలు గానీ ప్రశ్నించకూడదని అంటున్నారు. ఈ జిల్లాలో పనిచేయడమే గొప్ప అని, ఈ ప్రాంతంలో ఏ వైద్యులు కూడా విధులు నిర్వహించడానికి సుముఖంగా లేరని, విధులు నిర్వహించకుండానే జీతాలుబాత్యాలు పొందిన, ప్రజలు కానీ అధికారులు కానీ ప్రశ్నించకూడదని, ఈ ప్రాంతంలో పనిచేయడానికి వైద్యులు ఎవరు ముందుకు రారని, ఉన్న వైద్యులు వారు వచ్చినప్పుడే వైద్య సేవలు పొందాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. ప్రజలు ఎవరు కూడా తమని ప్రశ్నించవద్దని, ఎవరైనా ప్రశ్నిస్తే, ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇక్కడి నుంచి వెళ్ళిపోతామని ఎమోషనల్ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, ఈ హాస్పిటల్లోని అధికారులు సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తమపై ఫిర్యాదులు చేస్తే, ఇక్కడి నుండి వెళ్ళిపోతామని బెదిరిస్తున్నారు. ఈ మారుమూల ప్రాంతంలో ఎవరు కూడా విధులు నిర్వహించడానికిసిద్ధంగా లేరని, అందుకే వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నదని, దూర ప్రాంతాల నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ, విధులు నిర్వహిస్తున్నారు. అత్యవసరాల సమయంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. రోగులకు ఇవ్వాల్సిన భోజనం, ఉదయం పూట ఇవ్వాల్సిన అల్పాహారం ఇవ్వడం లేదని తెలిపారు. లక్షల రూపాయలు బిల్లులు పొందుతూన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడితే ప్రశ్నించవద్దని, ప్రశ్నిస్తే ఎవ్వరు కూడా విధులకు రారని, అవినీతి, అక్రమాలకు పాల్పడిన, రాజకీయ నాయకుల అండదండలతో కొనసాగుతున్నారు. ఉన్నతాధికారులు ఈ ఆసుపత్రిని ప్రతినిత్యం ఆకస్మిక తనిఖీలు జరిపితే, ఈ ఆస్పత్రి బాగోతం బట్టబయలు అవుతుందని, రోగులు పేర్కొంటున్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇన్ పేషెంట్లుగా ఉన్న కొంతమంది తమ ఆవేదన వ్యక్తం చేశారు. గట్టిగా మాట్లాడితే, తిరిగి తమ పాయింట్ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు.

# గ్రామ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

**- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్**

**- అంబేద్కర్ సంఘం పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు**



**చేవెళ్ల ,జులై 28(నినాదం న్యూస్):** గ్రామ దేవతల ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ ఆకాంక్షించారు. చేవెళ్ల గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఇంటికి ఒక్క బోనం చొప్పున మహిళలు తీసుకవచ్చి కాలనీవాసులు ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా అమ్మవారి గుడి వద్దకు తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ...అమ్మ వారు గ్రామ ప్రజలను ఎల్లప్పుడూ కాపాడుకుంటూ గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలుపండాలని, పశు పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని, గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని వేడుకున్నామని అన్నారు. ఈ ఉత్సవంలో పోతురాజు విన్యాసాలు, యువకుల స్టెప్పులు, ఆడపడుచుల సాంప్రదాయ దుస్తులు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రఘునాథ్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి జులై 28 (నినాదం న్యూస్)** బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని వారి విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతు జిల్లాలో ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జిల్లాకు మేలు చేసింది ఏమీ లేదని ప్రశ్నించిన రఘునాథ్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.వెరబెల్లి ఫౌండేషన్ ఏర్పాటు చేసి నిస్వార్ధంగా పేద ప్రజలకు,పేద విద్యార్థులకు అభాగ్యులకు,నిరుద్యోగ యువతకు,వరద బాధితులకి అండగా ఉంటున్న రఘునాథ్ కి ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని అన్నారు.పూటకో పార్టీ మారుతు,ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే నాయకులకు రఘునాథ్ ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే చేసిందేమీ లేదని పలు ఆరోపణలు వస్తున్నప్పటికీ వాటిమీద ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.మొదటి నుండి నియోజకవర్గ ప్రజల కోసం వారి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఆయనను విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు.నిస్వార్ధంగా తన సొంత డబ్బులతో సేవ చేసే నిజాయితీపరుడైన తమ నాయకునిపై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.


# పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**భీమదేవరపల్లి జూలై 28 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో మెడికల్ క్యాంపులు, పారిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ ఇతర సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రోజు గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన చల్లూరి రమేష్ కుటుంబానికి 50 కేజీల బియ్యం,కొప్పూరు గ్రామంలో ఇటీవల మరణించిన కొండూరు శివలింగ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్‌గా ఉంటూ మండలంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ట్రస్ట్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ సేవలను మండల వ్యాప్తంగా పలువురు కొనియాడు తున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా, ఊస కోయిల ప్రకాష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గుల్ల పూర్ణ చందర్, సట్ల మధు బొల్లంపల్లి కాంతారావు, హరికృష్ణ,చిలుక ప్రమోద్, అంబాల భాస్కర్, సీతంపేట భాస్కర్, కొయ్యడ జనార్ధన్, మండ సమ్మయ్య, పరకాల కొమురయ్య, గట్టు ప్రభాకర్, మండ కరం చంద్, ఆడెపు వెంకటయ్య, తాళ్లపల్లి కొముం య్య, తూముల రాజమౌళి, గడిపే బిక్షపతి, గడిపే మొగిలి, సుంచు సతీష్ పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో ఘనంగా బోనల పండుగ

**అల్వాల్, జూలై 28 (నినాదం న్యూస్)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో దుర్గ మాత, నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా ఉదయం పంతులు శ్రీ రాంప్రసాద్ శర్మ అమ్మవార్లకు అభిషేకం నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు పూజలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో గుడి కమిటి అధ్యక్షులు సుధాకం ొరెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు శివరాజు,భాస్కర్ గౌడ్, మధుకర్, నాగన్న, శ్రీకాంత్ రావు, అనీల్, శివశరణప్ప , జైపాల్ రెడ్డి, మనోహర్ రావు, సాయి రాం గౌడ్ పాల్గొన్నారు గుడి వ్యవస్థాపకులు గుండాల కమలమ్మ (భర్త కీర్తి శేషులు గుండాల వెంకట్రావులు పాల్గొని పూజలు నిర్వహించారు కాలనీ కి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటున్నవని అందరు ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా ఉండాలని, అందరని కాపాడే దేవత అని కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వర్ రావు ఉన్నారు.



# అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ లభ్యం



**ఇల్లందు,జూలై28(నినాదం న్యూస్):** పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లో ఉంటూ జవహర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గుగులోత్ తనీష్ బుధవారం అదృశ్యమైన విషయం విధితమే.దీంతో తల్లితండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులతో పాటుగా బంధువులు సైతం గాలింపు చర్యలు చేపట్టారు.ఇది ఇలా ఉండగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రం తిరుపతిలో విద్యార్థి ఆచూకీ లభ్యమైనట్లు తెలుస్తుంది.విషయం ఇల్లందు పోలీస్ కు సమాచారం ఇవ్వగా ప్రత్యేక టీం అక్కడికి వెళ్లి విద్యార్థి తనీష్ ను ఇల్లందుకు తీసుకొచ్చి తల్లితండ్రులకు అప్పగిస్తునట్లు తెలుస్తుంది.

## వర్షాకాలంలో విద్యుత్‌తో జర పైలం

# అప్రమత్తతే శ్రీరామరక్ష.!

**పిడుగులు, విద్యుత్ స్తంభాలు, వైర్లతో జాగ్రత్త...**

**కాల్వలు, చెరువులు, వాగుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం..**

**వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తప్పనిసరి..**

**మునగాల,జులై 28 (నినాదం న్యూస్):**

వానాకాలం వచ్చిందంటే విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. కరెంటు విషయంలో ఆదమరిస్తే ప్రమాదాలు కొని తెచ్చుకున్నట్లే... వ్యవసాయదారులు బోరు బావులు, చెరువులు, కాలువల వద్ద విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి పంటలు సాగు చేస్తుంటారు . ఈ సమయంలో మోటార్ల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటిస్తే ప్రమాద బారిన పడకుండా ఉండవచ్చు. ప్రైవేటు వ్యక్తుల సహాయంతో వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫీజులు, లైన్ మార్పిడి వంటి మరమ్మత్తులను చేయకూడదని అధికారులు సూచిస్తున్నారు. ఇలాంటి సమయంలోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటాయి.



విద్యుత్ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు

- 11 కె.వి విద్యుత్ లైన్‌ల కింద ట్రాన్స్ ఫార్మర్ లైన్ ఉంటే ట్రాన్స్ ఫార్మర్ ఆఫ్ చేసి ఉన్నా ఎర్త్ వచ్చే అవకాశం ఉంది. ట్రాన్స్ ఫార్మర్ రిపేరు వస్తే దాని పైన ఉన్న లెవెన్ కె.వి విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేసుకోవాలి.
- తమ పంట పొలాల వద్ద విద్యుత్ తీగల కిందకు వాలి ఉన్న... లూజ్ గా ఉన్న వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలి.
- పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ పూర్తిగా నిలిచిపోకపోతే విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉంది. ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేయవలసి వస్తే తప్పనిసరిగా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించి వారితోటే మరమ్మతులు చేయించుకోవాలి. అలాగే ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు లేకుండా చూసుకోవాలి.
- వర్షాల కారణంగా పాత భవంతులు, రేకుల షెడ్లలో నివసించేవారు ఇంట్లో విద్యుత్ తీగలతో జాగ్రత్త వహించాలి
- మోటార్ల వద్ద విద్యుత్ సరఫరా లోపం ఉంటే ఎలక్ట్రీషన్ తో పని చేయించుకోవాలి. పరిజ్ఞానం లేకుండా సొంతంగా మోటార్లను ముట్టుకోవద్దు
- విద్యుత్ సంబంధించి మోటారుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫీజు బాక్స్ స్టార్టర్ తప్పనిసరిగా ఉండాలి.
- విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ దృష్టిలో ఉంచుకొని సరైన ఫీజు వేయాలి. మోటార్ వద్ద ఫీజుల ఇండికేటర్ బల్బులు స్టార్టర్ ను ఒక చెక్కపై గాని, తడవకుండా ప్లాస్టిక్ బాక్స్ లో కానీ బిగించుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుప డబ్బాలపై బిగించకూడదు.
- మోటార్ పనిచేయని సమయాలలో చేతితో దాన్ని తాగకూడదు. టెస్టర్ ని ఉపయోగించి మాత్రమే పరీక్షించాలి.
- విద్యుత్ స్తంభాల నుంచి వ్యవసాయ మోటారుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వీచినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటార్ మీద ప్రభావం చూపుతుంది.
- రైతులు ఉపయోగించే విద్యుత్ ఉపకరణాలను విద్యుత్ శాఖ నిబంధనల మేరకు వినియోగించుకోవాలి. తాత్కాలిక కనెక్షన్లతో మోటర్లు నడపకూడదు.

**ఎల్.టీ లైన్లతో..**

వర్షాలు, గాలి దుమ్ముల వల్ల చెట్లు విరిగిపడటం, అధిక లోడుతో తీగలు స్పార్క్ వచ్చి తెగే అవకాశం ఉంది. 11 కె.వి లైన్లు అయితే ఎర్త్‌అయి ఫీడర్ ట్రిప్ అవుతుంది. బలహీనంగా ఉన్న లైన్లను గుర్తించి మారుస్తుంటారు. కానీ ఎల్.టీ లైన్ల మరమ్మత్తులకు అంతగా ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఇందులో రక్షణ వ్యవస్థలు ఏవీ పనిచేయకపోవడంతో పొరపాటున వీటిని తాకితే ప్రాణం పోతుంది.



**చేయకూడని పనులు**

- వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలను తాకకూడదు.
- నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లొద్దు.
- తడి చేతులతో,తడి బట్టలతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవద్దు.
- స్విచ్ బోర్డులను పిల్లలకు అందకుండా ఎత్తులో ఉంచాలి.
- స్తంభం, ట్రాన్స్ ఫార్మర్, ఎర్త్ వైర్ల వద్ద మూత్ర విసర్జన చేయకూడదు.
- భవన నిర్మాణ పనులు చేసేటప్పుడు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలి.
- కరెంటు సరఫరా లేదని... నేరుగా విద్యుత్ మరమ్మతులు చేయరాదు.

**ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతే ఎక్స్ గ్రేషియా**

విద్యుత్ ప్రమాదం వల్ల మరణిస్తే మనుషులకు 5 లక్షలు, మూగజీవాలకు 7వేల నుంచి 40,000 వరకు ఎక్స్ గ్రేషియా అందుతుంది. దీనికోసం మృతుడి మరణ ధ్రువీకరణ పత్రం, ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్ట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో సంబంధిత విద్యుత్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తులపై డివిజనల్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తారు. తద్వారా ఎక్స్ గ్రేషియా పొందే అవకాశం ఉంటుంది.

కోదాడ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు డిఈ ఆపరేషన్స్ 9491056402, ఏడిఈ హుజూర్ నగర్ 9440813542,ఏఈ హుజూర్ నగర్ 9440813579, ఏడిఈ కోదాడ 9440813538, ఏఏఈ కోదాడ టౌన్ 9440813618, ఏఏఈ కోదాడ రూరల్ 9440813616, ఏడిఈ మునగాల 9491056419, ఏఈ మునగాల 9440813612, ఏఈ మఠంపల్లి 9440813586, ఏఈ గరిడేపల్లి 9440813575, ఏఏఈ నేరేడుచర్ల 9440813850, ఏఈ పాలకీడు 8333904579, ఏఏఈ చిలుకూరు 9440813606, ఏఈ మేళ్లచెరువు 9440813615, ఏఈ చింతలపాలెం 8185041947, ఏఏఈ నడిగూడెం 9440813619, ఏఏఈ మోతె 9440813605, ఏఈ అనంతగిరి 7702888898



చొప్పదండి మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో

## మార్కెట్ పాలకవర్గానికి సన్మానం

**చొప్పదండి జులై 28 (నినాదం న్యూస్)**

ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యాల యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మార్కెట్‌కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువ ంటి ఇబ్బందులు రాకుం డా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీతో అందివచ్చిన అవకాశాన్ని ఉపయో గించు కుని ప్రతీ రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడం తో పాటు, ఎటువంటి భేషజాలు లేకుండా అందరి సలహాలు సూచనలు తీసుకుని మార్కెట్లును అభివృద్ది విష యంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కదారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న నర్ల సురేష్




**అల్వాల్, జులై 28 ( నినాదం న్యూస్)**

మచ్చ బొల్లారం లోని అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నార్ల సురేష్ సేవాసమితి వ్యవస్థాపక చైర్మన్ నర్ల సురేష్ తెలిపారు. ఆలయ కమిటీ వారు నార్ల సురేష్‌కు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నార్ల సురేష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక, ఆషాడ మాసం అంటే అమ్మవారికి అత్యంత ప్రీతికరం ఈ మాసంలో భక్తితో భక్తులు తెచ్చే నైవేద్యాన్ని అమ్మ ఇష్టంతో స్వీకరించి భక్తులకు ఏ ఆపద రాకుండా ఆదుకుంటూ ఆయురారోగ్యాన్ని ధనధాన్యాలను నిండుగా సమకూరుస్తా దన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు అంజిరెడ్డి, దశరథ్, శ్రీరాములు, ధనరాజ్ బాలేష్ గుడి నిర్వాహకులు జితేందర్, దశరథ్, బాబు, పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ

**అల్వాల్, జులై 26 (నినాదం న్యూస్)**

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 7 గుళ్ళు మహంకాళి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు శ్రావణ్ ముదిరాజ్. తదానంతరం ఆయన మాట్లాడుతూ భక్తులందరూ బాగుండాలి అందులో మనం బాగుండాలని అన్నారు. భక్తులు ఉదయం నుండే భక్తులు తండోప దండుపా లుగా భక్తులు మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.



## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణమే లక్ష్యం

- దండే విఠల్ ఎమ్మెల్సీ

**సిర్పూర్, జూలై 28(నినాదం న్యూస్)**



కౌటాల మండలం లోని తుమ్మిడి హెటి వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ను నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. ఆదివారం ఆయన తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిని సందర్శించారు. ప్రాణహిత నది ఒడ్డున ఆయన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రానున్న రోజులలో పూర్తి చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పంట పొలాలకు నీళ్లు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభ సాక్షిగా ప్రకటన చేయడంతో రైతన్నలకెంతో సంతోషం కలిగిందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రైతన్నలు ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు సిడం గణపతి, అర్షద్ హుస్సేన్, బసర్కార్ విశ్వనాథ్, దుబ్బుల నానయ్య, నహీం, భింకర్ నారాయణ, ఋషి పటేల్, కలీమ్, పోర్తటి కొండు, చరణ్ దాసు, బొర్కుట్ విఠల్, గాజుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 20వేల కోట్లను కేటాయించాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ డిమాండ్**

**అల్వాల్, జులై 28 (నినాదం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో రూ.20,000 కోట్లను కేటాయించి, బీసీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హిమాయత్ నగర్ లోని రాజు బహదూర్ గౌర్ హాల్లో తాటిపాముల వెంకట్ రాములు అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన ప్రసంగిమును దేశంలో సగభాగం పైన ఉన్న బీసీలకు కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలను, రాష్ట్ర బడ్జెట్లో 20వేల కోట్లను కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కుల గణన చేపడతామని పార్టీలు ఎన్నికల ముందు చెప్పినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం సూచనీయమని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 31వ తేదీన బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహిస్తున్నామని బాల మల్లేష్ పేర్కొన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.



**ఆగస్టు 12న బీసీల డిమాండ్ డే పాటించండి**

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రాములు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీ హక్కుల సాధన కోసం ఆగస్టు 12న బీసీ డిమాండ్స్ డేగా పాటించాలని రాష్ట్ర అధ్యక్షుడు టి వెంకట్ రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న బీసీ హక్కులను కాపాడడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. దేశంలో బీసీల జన గణ మన చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బీసీలకు 20 లక్షల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో 20000 కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ధనుంజయ నాయుడు, రొయ్యల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి ఎన్ రాజమౌళి, ఏసాల అశోక్, పెరుగు కుమార్, ప్రమీల, శ్రావణ్ కుమార్, జనార్ధన్, పి లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి కృష్ణ నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
29 జూలై 2024

తెలంగాణ ప్రాంతీయం




# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**పాలేరు జూలై 28(నినాదం న్యూస్)**

కూసుమంచి మండలం పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పాలేరులో సైడ్ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా వరకు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పల్లెల్లో మురుగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు. ఇందుకోసం సీసీ, బీటీ రోడ్ల వెంట, వీధుల్లో పూర్తిస్థాయిలో డ్రైనేజీలు నిర్మిస్తామని అన్నారు. పారిశుధ్య సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, తమది మాటల ప్రభుత్వం కాదని చేతల్లో చేసి చూపుతున్నామని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ప్రకటించారు.

**37 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

వివిధ అనారోగ్య సమస్యలతో ప్రైవేటు హాస్పిటళ్ళలో చికిత్స చేయించుకున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 37 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తద్వారా మొత్తం రూ.8,16,500 లబ్ధి చేకూరింది. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామసహాయం మాధవి రెడ్డి, హాఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, యడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మామిడి వెంకన్న, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మంత్రి పొంగులేటి కానుక

- గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ
- రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్

**పాలేరు జూలై 28(నినాదం న్యూస్)**



కూసుమంచి మండలం పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూ తను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజా ప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.



# పేరుకే.. పెద్ద ఆసుపత్రి

## పేదలకు అందని ప్రభుత్వ వైద్యం!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 27(నినాదం న్యూస్ )**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని, ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు ప్రభుత్వ వైద్యం అందడం గగనమైంది, విధులు నిర్వహించాల్సిన వైద్యులు విధులకు గైర్హాజరవుతున్నారు. విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారు. సామాజిక జిల్లా ఆసుపత్రిలో 150 వైద్యులు ఉండాల్సిన చోట, కేవలం 25 వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. అందులో కొందరు మాత్రే విధులు నిర్వహిస్తున్నారు. ఈ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో, ఇష్ట రాజ్యాంగ విధులు నిర్వహిస్తున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ, శనివారం రోజున ఈ ఆసుపత్రిలో కేవలం ఒకే ఒక వైద్యుడు అందుబాటులో ఉన్నాడు. వైద్యం కోసం వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అంటు వ్యాధుల సీజన్ కావడంతో, ప్రతినిత్యం ఔట్ పేషెంట్లు 300 నుండి 400 వరకు వస్తున్నారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలే కానీ, వైద్యులు విధులకు హాజరు కాకపోవడంతో, ఆసిఫాబాద్ జిల్లా ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష అయింది. శనివారం రోజున దాదాపు 400 మంది -మిగతా 2లో

# ఓపెన్ జిమ్ పనులకు భూమి పూజ

**భీమదేవరపల్లి జూలై 28(నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఆరు ఓపెన్ జిమ్ సెంటర్లు మంజూరు అవగా ఆదివారం రోజు గట్ల నర్సింగాపూర్ లో కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ భూమి పూజ చేశారు. త్వరలోనే ఓపెన్ జిమ్ ను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, గూల్ల పూర్ణచందర్, సట్ల మధు, బొల్లంపల్లి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి



**భీమదేవరపల్లి జూలై 28(నినాదం న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ముల్కనూరులో బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ముందుగా బిజెపి జెండాను ఆవిష్కరించి, భరతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించిందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తానని మరిచిందన్నారు. భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో మాజీ సర్పంచుల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, సర్పంచుల బిల్లుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊస కోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, సదానందం, రవీందర్, కవిత, సదానందం, ప్రతాప్, సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.